ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
తమిళనాడు
TAMILNADU
బుధవారం 3 జనవరి 2024

**ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక**

ఆంధ్రజ్యోతి దిన పత్రిక కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఏవైనా సమస్యలుంటే క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

A.C.O - 9003200801
S.R - 9551168092

27/11, సౌందరరాజన్ స్ట్రీట్, టి.నగర్, చెన్నై-600017



విమానాశ్రయం విశేషాలను మ్యాప్ ద్వారా ప్రధానికి వివరిస్తున్న కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా. పక్కనే సీఎం స్టాలిన్, కేంద్రమంత్రి మురుగన్ తదితరులు

# తుఫాను బాధితులను ఆదుకుంటాం

**తమిళ ప్రజలకు అండగా ఉంటాం ● తిరుచ్చిలో ప్రధాని మోదీ భరోసా ● విమానాశ్రయ కొత్త టెర్మినల్ ప్రారంభం**



తిరుచ్చి విమానాశ్రయం కొత్త టెర్మినల్‌ను పై అంతస్థులో నిలిచి పరిశీలిస్తున్న మోదీ

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): వరద బాధితులుగా మిగిలిన తమిళ ప్రజలను ఆదుకుంటామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చారు. తిరుచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.1112 కోట్లతో నిర్మించిన కొత్త టెర్మినల్‌ను ఆయన మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.20 వేల కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో పూర్తయిన వివిధ పథకాలకు, కొత్తగా చేపట్టనున్న అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో 'నా తమిళ కుటుంబీకులారా! మీ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు' అంటూ తమిళంలో మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తమిళనాడు ప్రజలకు గతేడాది చేదు అనుభవాలు ఎదురయ్యాయని, తుఫానులు, వరదలతో ఎనిమిది జిల్లాలు అతలాకుతలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలో తన తొలి అధికారిక కార్యక్రమం తమిళనాట జరగడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తమిళనాట పర్యటించినప్పుడల్లా తనకు నూతనోత్తేజం వస్తోందన్నారు. తమిళనాట సర్ సీవీ రామన్ వంటి ఎందరో శాస్త్రవేత్తలు, తిరువళ్లువర్, భారతియార్ వంటి మహానుభావులు జన్మించారని, మహాత్ములను కనిన పుణ్యభూమి తమిళనాడు అని కీర్తించారు. రాష్ట్రంలో శ్రీరంగం, చిదంబరం, మదురై, రామేశ్వరం, వేలూరు నగరాలను రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేయనున్నామని చెప్పారు. తమిళనాడుకు మునుపటి కంటే మూడింతలు అధికంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు.

**కెప్టెన్‌కు నివాళి...** ప్రముఖ సినీనటుడు, ఎండీఎంకే అధినేత విజయకాంత్ సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లోనే కెప్టెన్‌గానే వ్యవహరించారని, కొద్ది రోజులకు ముందే ఆయనను కోల్పోయామని ప్రధాని మోదీ ఈ సభలో విచారం వ్యక్తం చేశారు. విజయకాంత్ మృతితో శోకతప్తులైన ఆయన కుటుంబీకులకు, అభిమానులకు సంతాపం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. హరిత ఉద్యమ నాయకుడు, ప్రముఖ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను కోల్పోవడం విచారకరమని పీఎం అన్నారు.

- తిరుచ్చి ఎన్ఐటీలో రూ.41 కోట్లతో నిర్మించిన నాలుగు అంతస్థుల భవన సముదాయం కలిగిన వసతి గృహాలు
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ చెంగల్పట్టు నుంచి ఎన్నూరు, తిరువళ్లూరు నుంచి బెంగళూరు, పుదుచ్చేరి నుంచి నాగపట్టినం, మదురై నుంచి తూత్తుకుడి వరకు 488 కి.మీల పొడవు గ్యాస్ పైప్‌లైన్ పథకం
- హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 697 కి.మీల విజయవాడ - ధర్మపురి 'మల్టీ ప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్' పథకం
- కల్పాక్కం అణువిద్యుత్ కేంద్రంలో రూ.400 కోట్లతో రూపొందించిన ఇంధన రీసైక్లింగ్ స్కీం
- సేలం - మేగ్నసైట్ జంక్షన్, ఓమలూరు - మేట్టూరు విభాగంలో 41.4 కి.మీల రైలు మార్గం
- మదురై-తూత్తుకుడి నడుమ 160కి.మీ.ల రైల్వే లైన్ డబ్లింగ్

### మోదీ ప్రారంభించిన పథకాలు..

- తిరుచ్చి - మానామదురై- విరుదునగర్ రైలు మార్గాల ఎలక్ట్రిఫికేషన్, సెంగోట- తెన్‌కాశి జంక్షన్ - తిరునల్వేలి - తిరుచెందూరు రైలు మార్గం ఎలక్ట్రిఫికేషన్
- జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో తిరుచ్చి - కల్లగం జోన్‌లో 30 కి.మీ.ల ఫోర్‌వే
- కల్లగం - మీన్‌సురుట్టి జోన్‌లో 60 కి.మీల దూరం వరకు ఫోర్‌వే, టూవే రహదారుల నిర్మాణం

# అంతర్జాతీయ విమానాశ్రయంగా మదురై

**చెన్నై నుంచి టోక్యో, పినాంగ్‌కు విమానసేవలు ● తిరుచ్చి సభలో సీఎం స్టాలిన్ వినతి ● అందరికీ విద్య అందించడమే ద్రావిడ పాలన**

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): దక్షిణాదిలో పేరుగడించిన పర్యాటక, ఆధ్యాత్మిక నగరాలు కన్నియాకుమారి, రామేశ్వరం ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు, భక్తుల కోసం మదురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. తిరుచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. అదే సమయంలో రైల్వేలు, జాతీయ రహదారులు, ఓడరేవులు, పెట్రోలియం, అణుశక్తి, ఉన్నత విద్య తదితరాలకు సంబంధించి పూర్తయిన పథకాలను ప్రారంభించి, కొత్త పథకాలకు శంకుస్థాపనలు చేశారు. ఆ సందర్భంగా ఏర్పాటైన సభలో స్టాలిన్ ప్రసంగిస్తూ... తిరుచ్చి, చెన్నై, కోయంబత్తూరు, మదురై, వేలూరు, తూత్తుకుడి విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులకు రూ.3118 కోట్ల విలువైన 2302.44 ఎకరాల ప్రభుత్వ స్థలాలు, పట్టా భూములను కేంద్ర విమానయాన సంస్థకు అప్పగించడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. మలేసియా, జపాన్‌తో రాష్ట్రానికి ఆర్థిక, సాంస్కృతికపరమైన సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని చెన్నై నుంచి పినాంగ్, టోక్యో నగరాలకు విమాన సేవలు ప్రారంభించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. చెన్నైలో రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి కేంద్రం తన వాటా నిధులను వేగిరంగా విడుదల చేయాలని కోరారు. దక్షిణాది జిల్లాలైన తూత్తుకుడి, తిరునల్వేలి సహా నాలుగు జిల్లాల్లో ఇటీవల సంభవించిన వర్ష బీభత్సాన్ని రాజకీయ పరమైన అంశంగా పరిగణించకుండా వరద బాధిత జిల్లాల ప్రజల అభ్యర్థనగా భావించి భారీగా నిధులు విడుదల చేయాలని స్టాలిన్ కోరారు. కేంద్ర మంత్రులు ఎం.జ్యోతిరాదిత్య సింధియా, ఎల్.మురుగన్ రాష్ట్ర గవర్నర్ రవి, రాష్ట్ర మంత్రులు కేఎన్ నెహ్రూ, ఈవీ వేలు, ఎంపీ ఎస్ తిరునావుక్కరసర్ తదితరులు పాల్గొన్నారు.





స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న సీఎం స్టాలిన్

**అందరికీ విద్య అందించడమే ద్రావిడ తరహా పాలన**

అంతర్జాతీయ స్థాయి విద్యను అందించటంతో దేశంలోనే తమిళనాడు పేరు గడించిందని సీఎం స్టాలిన్ అన్నారు. భారతిదాసన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ.. విద్యార్థుల్లో దాగిన ప్రతిభాపాటవాలను వెలికి తీసి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దటానికి ప్రవేశపెట్టిన 'నాన్ ముదల్వన్' పథకం సత్ఫలితాలనిస్తోందన్నారు. ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు సీఎం రిసెర్చ్ గ్రాంట్ స్కీం ఉపయోగపడుతోందన్నారు. మూవలూరు రామామృతం ఉన్నత విద్య భరోసా కార్యక్రమం ద్వారా మహిళా విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థినులకు డిగ్రీ కోర్సులు చదివేందుకు ప్రతినెలా రూ.వెయ్యి అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేసే దిశగా మదురైలోని కలైంజర్ శతజయంతి స్మారక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సభలో ఛాన్సలర్, గవర్నర్ ఆర్ఎన్ రవి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.సెల్వం, రిజిస్ట్రార్ వి.గణేశన్, ఉన్నతవిద్యాశాఖ మంత్రి ఆర్ఎస్ రాజకన్నప్పన్ తదితరులు పాల్గొన్నారు.

ఓం నమో నారాయణీ
శ్రీపురం సృష్టించి ప్రపంచమునకు అర్పించిన
శ్రీ శక్తి అమ్మ
48వ జయంతి వైభవం
03-01-2024 బుధవారం



| | | |
|---|---|---|
| ఉ. 05.00 గం॥లకు | గణపతి యాగం, ఆయుష్ యాగం<br>శ్రీ నారాయణీ మూలమంత్ర యాగం<br>పూర్ణాహుతి | స్థలం:<br>శ్రీ నారాయణి పీఠం |
| ఉ. 11.00 గం॥లకు | శ్రీ శక్తి అమ్మగారికి ఆహ్వానం, హారతి, పాదపూజ, పుష్పాభిషేకం, దైవ ప్రవచనాలు | |

శ్రీ శక్తి అమ్మ యొక్క జయంతి వేడుకలలో పాల్గొని అందరూ క్షేమముగా అమ్మ శ్రీ నారాయణి ఆశీర్వాదముతో శ్రీ శక్తి అమ్మ కృపతో సకల సౌభాగ్యములతో క్షేమముగా జీవించుటకు ప్రేమతో ఆహ్వానిస్తున్నాము.

Live on : www.sripuram.tv YouTube - sripuramtv f - Sripuram Sri Narayani Peedam


శ్రీ పురం శ్రీ నారాయణి పీఠం
తిరుమలై కోడి- వేలూరు- 632055. ఫోన్:+91416-2271202, 2206500 (10లైన్స్) ఫ్యాక్స్:+91416-2206666
Email :contact@sripuram.org |www.sripuram.org | www.narayanipeedam.org
www. sripuram.tv - sripuramtv - Sripuram Sri Narayani Peedam
SRI NARAYANI PEEDAM
SRIPURAM

Tirumala Tirupati Devasthanams

Shri Ram Janmbhoomi Kshetra Prana Prathishta Celebrations

03rd to 26th January, 2024





*Inauguration of Celebrations & Sri Rama Statue*
on Wednesday 3rd January at 4.00pm
at Sri Venkateswara Temple,
Venkatanarayana Road, T.Nagar, Chennai - 600017.
by
**Sri K. Parasaran,**
Senior Advocate, Supreme Court
Founder-Trustee Member, Sri Ram Janmbhoomi Teertha Kshetra Trust
**Sri S. Vedantam,**
President, Vishva Hindu Vidya Kendra will be the Guest of Honour
**U. Ve. Sri Velukkudi Krishnan**
will Speak on 'Ayodhyathil Shri Rama Avatharam'

**PROGRAMS from 4th to 26th January, 2024 at Sri Venkateswara Temple, T.Nagar, Chennai - 600017.**

10.30am to 12.00pm - Bhajans on Lord Rama | 4.30pm to 5.00pm - Chanting of Tharaka Rama Mantram

4th Jan (Thu) - 6.30pm - 7.30pm - Cotah Sisters - Vocal
5th Jan (Fri) - 6.30pm - 7.30pm - Sri Balasai - Flute
6th Jan (Sat) - 5.15pm - 6.15pm - Sri Sarath Santosh - Vocal
6.30pm - 7.30pm - Smt. Srivardhini Thaman - Vocal
7th Jan (Sun) - 5.15pm - 6.15pm - Smt. Bhamidipathi Lalitha - Vocal
6.30pm - 7.30pm - Smt. Vinaya & Sri Sai Ganesh - Vocal
8tth Jan (Mon) - 6.30pm - 7.30pm - Kum. Snigdha Desiraju - Vocal
9th Jan (Tue) - 6.30pm - 7.30pm - Kum. Ranjani Radha - Vocal
10th Jan (Wed) - 6.30pm - 7.30pm - Kum. Yadushree - Vocal
11th Jan (Thu) - 6.30pm - 7.30pm - Priya Sisters - Vocal
12th Jan (Fri) - 6.30pm - 7.30pm - Sri Sumanas Sharma - Vocal
13th Jan (Sat) - 5.15pm - 6.15pm - Sri Sailesh Josyula & Group - Vocal
6.30pm - 7.30pm - Kum. A. Kanyakumari - Violin
14th Jan (Sun) - 5.15pm - 6.15pm - Serugudi Sisters - Vocal
6.30pm - 7.30pm - Smt. Shruthi Bhatt - Vocal
15th Jan (Mon) - 6.30pm - 7.30pm - Sri E.R. Anirudh - Vocal
16th Jan (Tue) - 6.30pm - 7.30pm - Kum. Uthara Unnikrishnan - Vocal
17th Jan (Wed) - 6.30pm - 7.30pm - Sri Raghavan Manian Vocal & Saxophone
18th Jan(Thu) - 6.30pm - 7.30pm - Sri C.V.P. Sastry - Vocal
19th Jan (Fri) - 5.15pm - 6.15pm - Sri Pramath Subramaniam - Vocal
6.30pm - 7.30pm - Smt. Sameera Bharadwaj - Vocal
20th Jan (Sat) - 5.15pm - 6.15pm - Kum. Prakruthi Reddy - Vocal
6.30pm - 7.30pm - Smt. Soujanya & Kum. Sireesha - Vocal
21st Jan(Sun) - 5.15pm - 6.15pm - Sri Patanjali & Sri Viswanathan - Flute
6.30pm - 8.00pm - Dance by Dr. Padma Subramaniam & Veena Recital by Sri B. Kannan
22nd Jan(Mon) - 5.15pm - 6.15pm - Kum. Gayatri Vibhavari - Vocal
6.30pm - 7.30pm - Delhi Sisters - Vocal
23rd Jan (Tue) - 5.15pm - 6.15pm - Smt. Geetha Kesavan - Vocal
6.30pm - 7.30pm - Sri R.P. Shravan - Vocal
24th Jan (Wed) - 6.30pm - 7.30pm - Kum. Lavanya Sudarshan - Vocal
25th Jan(Thu) - 6.30pm - 7.30pm - Kum. Nagathisya - Vocal
26th Jan (Fri) - 6.30pm - 7.30pm - Dr. V.L.Sudarshan & Group - Vocal

*All are welcome*

*Pranaams: J S R Infra Developers P Ltd*

## సమాచార దర్శిని

### నేడు సీపీఎం ఆందోళన

పెరంబూర్, జనవరి 2: రాష్ట్రప్రభుత్వం కోరిన వరద నివారణ నిధిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.బాలకృష్ణన్ విడుదల చేసిన ప్రకటనలో... 'మిచౌంగ్ తుఫాను కారణంగా చెన్నై, తిరువళ్లూర్, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాలు, భారీవర్షాలతో తిరునల్వేలి, తూత్తుకుడి, కన్నియాకుమారి, తెన్‌కాశి జిల్లాలు భారీ నష్టాన్ని చవిచూశాయన్నారు. బాధిత ప్రాంతాల్లో వరద నివారణ చర్యలు సహా ప్రజలను ఆదుకొనేందుకు రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక రాష్ట్రప్రభుత్వానికి సహాయంగా ఉండేలా అవసరమైన నిధులు అందజేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం కోరిన నిధులు సత్వరం విడుదల చేయాలని కోరుతూ స్థానిక శాస్త్రిభవన్ ఎదుట బుధవారం ఉదయం ఆందోళన చేపట్టనున్నట్లు బాలకృష్ణన్ తెలిపారు.

### నేడు కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు

అడయార్, జనవరి 2: తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 4వ తేదీ నుంచి సమ్మెకు దిగాలని రవాణా కార్మిక సంఘాలు నిర్ణయించాయి. దీంతో రవాణా శాఖ ఉన్నతాధికారులు కార్మిక సంఘాల ప్రతినిధులతో బుధవారం చర్చలు జరపాలని నిర్ణయించాయి. పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించాలని, ఖాళీలను భర్తీ చేయాలని, డీఏ బకాయిలను తక్షణం చెల్లించాలని, 15వ వేతన సంఘం సిఫార్సులపై చర్చలకు ఆహ్వానించాలని, ఇలా అనేక డిమాండ్లతో రవాణా కార్మిక సంఘాలు ఈ నెల 4వ తేదీ నుంచి సమ్మెకు దిగనున్నట్టు ప్రకటించాయి. దీంతో గత నెల 27వ తేదీన కార్మిక సంఘాల ప్రతినిధులతో రవాణా శాఖ ఉన్నతాధికారులు చర్చలు జరిపినప్పటికీ అవి ఫలించలేదు. ఈ క్రమంలో రెండో దఫాలో భాగంగా, బుధవారం చర్చలు జరుగనున్నాయి. రవాణా కార్మికులు సమ్మెకు వెళ్ళకుండా అడ్డుకట్ట వేసేలా ఈ చర్చలు జరుగనున్నాయి.

### నేటినుంచి వాలీబాల్ పోటీలు

ఐసిఎఫ్, జనవరి 2: రాష్ట్ర వాలీబాల్ సంఘం ఆధ్వర్యంలో తమిళనాడు వాలీబాల్ లీగ్ (టీఎన్‌వీఎల్) పోటీలు బుధవారం ప్రారంభం కానున్నాయి. స్థానిక మైలాపూర్‌లో వున్న శాంథోమ్ మహోన్నత పాఠశాల ఇండోర్ స్టేడియంలో ఈనెల 12వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీల్లో చెన్నై రాక్‌స్టార్స్, విల్లుపురం సూపర్‌కింగ్స్, కృష్ణగిరి బుల్స్, విరుదునగర్ కింగ్ మేకర్స్, కన్నియాకుమారి ఫీనిక్స్, కడలూర్ విత్ అజ్ అనే ఆరు జట్లు పాల్గొంటున్నాయి. ఒక్కో జట్టులో 14 మంది క్రీడాకారులున్నారు. ఈ పోటీల్లో ఛాంపియన్‌గా నిలిచే వారికి రూ. 5లక్షలు, రన్నరప్‌కి రూ.3 లక్షలు, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.2 లక్షలు ఇవ్వనున్నారు.

### నేటితో ముగియనున్న 'నిఫ్ట్' పరీక్ష దరఖాస్తుల స్వీకరణ

ఐసిఎఫ్, జనవరి 2: 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) ప్రవేశ పరీక్ష దరఖాస్తుల నమోదు బుధవారంతో ముగియనుంది. ఔత్సాహికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. నిఫ్ట్ సంస్థలు దేశవ్యాప్తంగా పని చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సంస్థలు నిర్వహించే కోర్సుల్లో చేరేందుకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులవ్వాల్సివుంటుంది. ఫిబ్రవరి 5న జరగనున్న ఈ పరీక్ష రాసేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ డిసెంబరు 5న ప్రారంభమైంది. ఈనెల 3వ తేదీతో గడువు ముగియనుండగా ఔత్సాహికులు Nift.ac.inలో దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.5 వేలు ఆలస్య రుసుముగా చెల్లించి, ఈనెల 4 నుంచి 8వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు http;//www.nt.ac.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

### నాలుగు జిల్లాల్లో రేపటి నుంచి అర్ధవార్షిక పరీక్షలు

ఐసిఎఫ్, జనవరి 2: ఇటీవల వర్షం కారణంగా రద్దయిన అర్ధవార్షిక పరీక్షలు గురువారం ప్రారంభం కానున్నాయి. పాఠశాల విద్యార్థులకు డిసెంబరు 13 నుంచి 22వ తేదీ వరకు అర్ధవార్షిక పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. భారీ వర్షాల కారణంగా తిరునల్వేలి, కన్నియాకుమారి, తూత్తుకుడి, తెన్‌కాశి జిల్లాల్లో మాత్రం పరీక్షలు వాయిదా పడ్డాయి. అర్ధవార్షిక పరీక్షలు, క్రిస్మస్, న్యూఇయర్ సెలవుల అనంతరం ఈ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి.

### 5న పాఠశాలల్లో ఎస్‌ఎంసీ సమావేశాలు

పెరంబూర్, జనవరి 2: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 5వ తేది స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి నెలా తొలి శుక్రవారం ఎస్‌ఎంసీ సమావేశం నిర్వహించి, పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా బోధన, విద్యార్థుల ప్రవర్తన తదితరాలపై చర్చిస్తుంటారు. ఈ నేపథ్యంలో, 5న శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఎస్‌ఎంసీ సమావేశాలు నిర్వహించి, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు నివేదిక రూపంలో సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

### 22 నుంచి బిట్రగుంట రైళ్లు రద్దు

పెరంబూర్, జనవరి 2: విజయవాడ డివిజన్‌లో చేపట్టిన మరమ్మతుల కారణంగా బిట్రగుంట- చెన్నై సెంట్రల్- బిట్రగుంట రైళ్లు (నెం.17237/17238) ఈనెల 22 నుంచి 26వ తేది వరకు పూర్తిగా రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.

### పక్షుల గణనకు విద్యార్థులకు ఆహ్వానం

పెరంబూర్, జనవరి 2: రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పక్షుల గణనలో పాల్గొనేందుకు పాఠశాల, కళాశాల విద్యార్థులు, పక్షుల ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనవచ్చని అటవీ శాఖ పేర్కొంది. జలాశయాల్లో ఉండే పక్షుల గణన ఈనెల 27, 28 తేదీల్లో, నేలపై ఉండే పక్షుల గణన మార్చి 2, 3 తేదీల్లో డివిజన్ల వారీగా చేపట్టనున్నామన్నారు. ఈ గణనలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు, ఇతరులు తమ జిల్లాల్లోని అటవీ శాఖ కార్యాలయాలను సంప్రదించి పేరు నమోదు చేసుకోవచ్చు.

### ఈ నెలలో బ్యాంకులకు 12 రోజుల సెలవు

ఐసిఎఫ్, జనవరి 2: జాతీయ, ప్రైవేటు బ్యాంకులకు ఈనెల 12 రోజుల పాటు సెలవులు వచ్చాయి. ఈ నెల 2, 4వ శనివారం సెలవు దినాలు. అలాగే ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా 1న సెలవు. సంక్రాంతిని పురస్కరించుకుని 15వ తేదీ, తిరువళ్లువర్‌డే సందర్భంగా 16వ తేదీ, ఉళవర్ తిరునాళ్ 17వ తేదీ, తైపూసం 25వ తేదీ, గణతంత్ర దినోత్సవం 26న, నాలుగు ఆదివారాలు చొప్పున మొత్తం ఈ నెల 12 రోజులు బ్యాంకులకు సెలవులు వచ్చాయి.

### 600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి అంతరాయం

ఐసిఎఫ్, జనవరి 2: తిరువళ్లూర్ జిల్లా అత్తిపట్టులో ఉన్న ఉత్తర చెన్నై థర్మల్ విద్యుత్ కేంద్రంలో 600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి అంతరాయం కలిగింది. ఇక్కడున్న మొదటి స్టేషన్‌లో మూడు యూనిట్లలో తలా 210 మెగావాట్లు, రెండో స్టేషన్‌లో తలా 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్లలో విద్యుదుత్పత్తి జరుగుతోంది. ఈ నేపథ్యంలో, రెండో స్టేషన్‌లోని మొదటి యూనిట్‌లో బాయిలర్ ట్యూబ్‌లో ఏర్పడిన లీకేజీ కారణంగా ఉత్పత్తిని ఇంజనీర్లు నిలిపివేశారు. మరమ్మతుల అనంతరం ఉత్పత్తి ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

# 2 కోట్ల కుటుంబాలకు అయోధ్య ఆహ్వాన పత్రికలు

● రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ షురూ

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో శిల్పకళాచాతుర్యంతో నిర్మించిన రామాలయ మహా కుంభాభిషేక వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలో 2 కోట్ల కుటుంబాలకు ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్ సభ్యులు ఇంటింటికీ వెళ్లి పత్రికలను అందిస్తున్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక భావాలు మెండుగా కలిగిన కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఇదివరకే ఈ సంస్థలకు చెందిన నాయకులు పర్యటించి ఆహ్వాన పత్రికలను అందించడానికి అర్హులైనవారిని ముందుగానే ఎంపిక చేయడం విశేషం. అయోధ్య రామాలయ మహాకుంభాభిషేకం జరగనున్న ఈనెల 22న దేశవ్యాప్తంగా అన్ని ఇళ్లలో దీపాలు వెలిగించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం విదితమే. ఇక ఆహ్వానపత్రికలతో పాటు అయోధ్య రామాలయ ప్రాంతంలో పూజించి తెప్పించిన అక్షతలు, శ్రీరాముడి చిత్రపటం, ఆలయ నమూనా చిత్రం, కుంభాభిషేక వివరాలున్న కరపత్రాన్ని అందిస్తున్నారు. బీజేపీ, విశ్వహిందూ పరిషత్, హిందూ మున్నాని, ఏబీవీపీ, భజరంగ్‌దళ్ సహా సుమారు 30 సంస్థలకు చెందిన నిర్వాహకులు ఈ ఆహ్వానపత్రాల పంపిణీని భుజాలకెత్తుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15లోగా రెండు లక్షల కుటుంబాలకు ఆహ్వాన పత్రికల పంపకాన్ని పూర్తి చేయనున్నట్టు విశ్వహిందు పరిషత్ పేర్కొంది.



చెన్నైలో ఓ కుటుంబీకులకు అయోధ్య ఆహ్వానపత్రికను అందిస్తున్న వీహెచ్‌పీ ప్రముఖులు

### 2.69 శాతం పెరిగిన క్షయ రోగుల సంఖ్య

ఐసిఎఫ్, జనవరి 2: రాష్ట్రంలో గత ఏడాది 96,709 మంది క్షయవ్యాధికి గురయ్యారు. ఈ సంఖ్య 2022 సంవత్సరం కంటే 2.69 శాతం అధికమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. 2025 లోపు క్షయరోగ రహిత రాష్ట్రంగా మార్చేందుకు నిర్ణయించిన ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఎక్కడికక్కడ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ రోగుల్ని గుర్తిస్తోంది. ఆ మేరకు వారికి చికిత్స కూడా అందిస్తోంది. కేంద్రప్రభుత్వ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఈ వ్యాధికి గురి కాగా రాష్ట్రంలో 2023లో 96,709 మంది క్షయవ్యాధి బారిన పడ్డారు. వారిలో 73,488 మంది ప్రభుత్వాసుపత్రుల్లో, 23,221 మంది ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. 2022లో 94,171 మంది క్షయకు గురయ్యారు.

### తిరుచ్చిలో బీజేపీ పారిశుధ్య కార్యక్రమం



చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాకను పురస్కరించుకుని రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తిరుచ్చిలో పారిశుధ్య కార్యక్రమం జరిగింది. ఆ పార్టీ రాష్ట్ర కో-ఇన్‌చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు తిరుచ్చిలోని 1, 2 వార్డుల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పండితురై, సర్వేశరన్, పీఎల్ సతీష్ తదితరులు కూడా పాల్గొన్నారు.

### ఆలయ నేల గదిలో కన్నడ శాసనం లభ్యం

ఐసిఎఫ్, జనవరి 2: తేని జిల్లా సిల్వార్పట్టి వినాయక ఆలయం నేల గదిలో కన్నడ శాసనాన్ని గుర్తించినట్టు రామనాథపురం పురావస్తు పరిశోధన శాఖ అధ్యక్షుడు రాజగురు తెలిపారు. ఈ ఆలయంలో ఉన్న నేల గదిలో 3 అడుగుల ఎత్తు, 2.5 అడుగుల వెడల్పు, అర అడుగు మందం కలిగిన శిలాశాసనం ఉందని, అక్కడున్న గోడలో ఉంచి శాసనం కనబడకుండా పూత పనిచేశారని తెలిపారు. తాము గుర్తించిన శాసనం పైభాగంలో శివలింగం, సూర్యుడు, చంద్రుడు, వాటి కింద నాలుగు వరుసల్లో కన్నడ లిపి ఉందన్నారు. ఈ శాసనం 16వ శతాబ్దానికి చెందినదై ఉంటుందని ఆయన తెలిపారు.

### రూ.400 కోట్లకు క్యాలెండర్ల విక్రయం

ఐసిఎఫ్, జనవరి 2: శివకాశిలో రూ.400 కోట్ల విలువైన క్యాలెండర్ల విక్రయాలు జరిగాయి. విరుదునగర్ జిల్లా శివకాశిలో కొత్త సంత్సరం క్యాలెండర్ల తయారీ నాలుగు నెలలుగా జరుగుతోంది. సుమారు 100కు పైగా తయారీ సంస్థలు ఈ పనులు చేపట్టాయి. రాష్ట్రం సహా పొరుగు రాష్ట్రాల నుంచి 90 శాతం ఆర్డర్లు వచ్చాయని, సుమరు రూ.400 కోట్ల విలువైన క్యాలెండర్ విక్రయాలు జరిగాయని వ్యాపారులు తెలిపారు.

### ఈసీఐ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక విల్లివాక్కం భారతినగర్ 2వ వీధిలో ఉన్న ఈసీఐ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చెన్నై అసిస్టెంట్ కమిషనర్ ఎస్.జాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథికి, ప్రసంగీకులు రెవరెండ్ డాక్టర్ అభినయ దర్శన, సంఘ స్త్రీల సమాజ పెద్దలను, సంఘ కాపరి జి.బాబు రిచర్డ్ తదితరులను దుశ్శాలువతో ఘనంతా సత్కరించారు.

### పశువుల సంచారంతో హడలుతున్న ప్రయాణికులు



కొత్త బస్టాండ్‌లో సంచరిస్తున్న పశువులు

వేలూరు, జనవరి 2: స్థానిక కొత్త బస్టాండ్, సమీపంలోని రోడ్లపై పశువులు అధికంగా సంచరిస్తుండడంతో ప్రజలు, ప్రయాణికులు హడలుతున్నారు. ఈ బస్టాండ్‌కు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు బస్సులు నడుపుతుండగా, ప్రతిరోజు బస్టాండ్, పరిసర ప్రాంతాల్లో ప్రయాణికుల సంచారం అధికంగా ఉంటోంది. బస్టాండ్ సమీపంలోని ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి. బస్టాండ్, రోడ్లపై పశుశుల సంచారం అధికంగా కావడంతో, ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తోందోనని ప్రయాణికులు, ప్రజలు హడలుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి, బస్టాండ్, రోడ్లపై పశువుల సంచారం అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### గవర్నర్ ఇల.గణేశన్ కాన్వాయ్‌లో అపశ్రుతి

● నిప్పంటించుకున్న వ్యక్తి

అడయార్, జనవరి 2: మణిపూర్ గవర్నర్ ఇల.గణేశన్ మదురై పర్యటనలో విషాదకర ఘటన జరిగింది. ఆయన వాహనశ్రేణిలోకి నిప్పంటించుకున్న ఒక వ్యక్తి దూసుకొచ్చాడు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని మంటలను ఆర్పివేసి, హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మదురైలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇల.గణేశన్ మంగళవారం ఉదయం 11.20 గంటలకు విమానంలో చెన్నై నుంచి మదురైకు చేరుకున్నారు. అక్కడ నుంచి అళగర్ సాలైలో ఉన్న ప్రభుత్వ అతిథి గృహంలో కొద్దిసేపు విశ్రాంతితీసుకుని కార్యక్రమం జరిగే ప్రాంతానికి బయలుదేరారు. ఆయన కాన్వాయ్ వెళ్తుండగా, మదురై కేకేనగర్ వక్ఫ్ కాలేజీ గేటు వద్ద ఉన్నట్టుండి 50 యేళ్ల వ్యక్తి ఒకరు శరీరంపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని కాన్వాయ్‌కు అడ్డంగా వచ్చాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే ఆయన శరీరం బాగా కాలిపోవడంతో హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలంరేపింది. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

### రూ.15 లక్షల పాలకోవా విక్రయం

ఐసిఎఫ్, జనవరి 2: ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని శ్రీవిల్లిపుత్తూర్‌లో రూ.15 లక్షల విలువైన పాల కోవా విక్రయాలు జరిగాయని వ్యాపారులు తెలిపారు. శ్రీవిల్లిపుత్తూర్ ఆండాళ్ ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులు తిరిగి వెళ్లేటప్పుడు ప్రసాదంతో పాటు పాలకోవా కొనుగోలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో, నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులు, పర్యాటకులు నగర వీధుల్లో ఉన్న దుకాణాల్లో పాలకోవా కొనుగోలు చేశారు. సాధారణంగా ప్రతిరోజు రూ.లక్ష విక్రయాలు జరుగుతుండగా, సోమవారం ఒకేరోజు న్యూ ఇయర్ సందర్భంగా రూ.15 లక్షల పాలకోవా విక్రయాలు జరిగాయని వ్యాపారులు తెలిపారు.

### నటుడు విశాల్ కేసులో లైకా సంస్థకు నోటీసులు

పెరంబూర్, జనవరి 2: నటుడు విశాల్ దాఖలు చేసిన కేసులో ఈ నెల 19వ తేదిలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని లైకా సంస్థకు మద్రాసు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. లైకా సంస్థకు చెందిన రూ.5.21 కోట్ల ఆస్తులు స్తంభింపజేయాలని నటుడు విశాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు లైకా సంస్థకు నోటీసులు జారీచేసింది.

### ఎనిమిది జిల్లాల్లో 9.17 లక్షల మందికి రూబెల్లా టీకాలు

పెరంబూర్, జనవరి 2: భారీవర్షాలు, వరద బాధిత ఎనిమిది జిల్లాల్లో 9.17 లక్షల మంది చిన్నారులకు రూబెల్లా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. చెన్నై, తిరువళ్లూర్, కాంచీపురం, చెంగల్పట్టు, తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి, కన్నియాకుమారి తదితర వరద బాధిత ప్రాంతాల్లో 8 నెలల నుంచి 15 ఏళ్లలోపున్న చిన్నారులు అంటువ్యాధులకు గురికాకుండా రూబెల్లా టీకాలు వేసే పనులు చేపట్టమన్నారు. ఈ క్రమంలో, పలువురు చిన్నారులు జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించి, వారికి చికిత్సలందించామని, ఇప్పటివరకు 8 జిల్లాల్లో 9.17 లక్షల మందికి రూబెల్లా టీకాలు వేసినట్లు ఆరోగ్య శాఖ తెలియజేసింది.

### రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం



నిరాశ్రయులకు ఆహారం అందజేస్తున్న రెడ్‌క్రాస్ నిర్వాహకులు

వేలూరు, జనవరి 2: స్థానిక కాట్పాడి డివిజన్ ఇండియన్ రెడ్‌క్రాస్ సంఘం ఆధ్వర్యంలో కాట్పాడి రైల్వేస్టేషన్ సమీపంలోని రోడ్లపై నివసించే వారికి ఆహారం, తాగునీరు, దుస్తులు అందజేసే కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో అవై అధ్యక్షుడు జనార్దనన్, మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు లివింగ్‌స్టన్, మోహన్, అవై ఉపాధ్యక్షుడు శ్రీనివాసన్, కోశాధికారి పళని, మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ దీనబంధు, సెల్వం పాల్గొని, సుమారు 500మందికి అన్నదానం చేశారు.

### మసీదుల పర్యవేక్షణకు రూ.1.24 కోట్లు



నిర్వాహకులకు చెక్కులు అందిస్తున్న మంత్రి సెంజి మస్తాన్

వేలూరు, జనవరి 2: జిల్లాలో మసీదుల పర్యవేక్షణ, మరమ్మతులకు రూ.1.24 కోట్లు అందజేశారు. స్థానిక సాయినాథపురంలోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి సెంజి మస్తాన్, సంబంధిత మసీదుల నిర్వాహకులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కార్తికేయన్, నల్లతంబి, శవరణన్, ఆర్డీఓ కవిత సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

### ఆరోగ్య కేంద్రానికి చక్రాల కుర్చీల వితరణ



కుర్చీలు అందజేస్తున్న రోటరీ నిర్వాహకులు

వేలూరు, జనవరి 2: స్థానిక కొత్త కార్పొరేషన్ కార్యాలయ సమీపంలో మంగళవారం రోటరీ అంతర్జాతీయ జిల్లా 3231 తరఫున ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చక్రాల కుర్చీలు వితరణగా అందజేశారు. రోటరీ సంఘం జిల్లా గవర్నర్ అధ్యక్షతన, రిటైర్డ్ ఇంజనీర్ సాయిశరవణన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కార్తికేయన్ పాల్గొని, ఆసుపత్రి నిర్వాహకులకు కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో సురేష్, ఛైర్‌పర్సన్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు డెంగ్యూ అవగాహన



డెంగ్యూపై అవగాహన కల్పిస్తున్న శివకుమార్

వేలూరు, జనవరి 2: స్థానిక కార్పొరేషన్ కమిషనర్ ఉత్తర్వులతో మంగళవారం 1వమండల పరిధిలోని 10 వార్డులో ఉన్న ఆక్సీలియం కళాశాలలో డెంగ్యూ అవగాహన సమావేశం జరిగింది. ఆరోగ్యశాఖ అధికారి శివకుమార్ పాల్గొని, డెంగ్యూ జ్వరం వ్యాప్తి, చేపట్టాల్సిన నివారణ చర్యలు, జ్వర బాధితులకు అందించాల్సిన చికిత్సలు తదితరాలపై అవగాహన కల్పించారు. అదే సమయంలో ఇల్లు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగాఉంచుకొనేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### తిరుమల ఘాట్‌లో వాహనం బోల్తా

తమిళనాడు భక్తులకు స్వల్పగాయాలు

తిరుమల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): తిరుమల రెండో ఘాట్‌లో మంగళవారం రాత్రి ఓ వాహనం బోల్తా పడింది. తమిళనాడుకు చెందిన ఆరుగురు భక్తులు శ్రీవారి దర్శనం కోసం టీఎన్ 22 బీఈ 2526 నెంబరు గల బొలెరో వాహనంలో తిరుమలకు బయల్దేరారు. రెండో ఘాట్‌లోని హరిణి ప్రాంతం సమీపంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

## వరుస సెలవుల తర్వాత నగర వాసుల తిరుగుముఖం

పరనూరు టోల్‌ప్లాజాలో వాహనాల రద్దీ ● ఏకంగా 25 కి.మీ మేరకు ట్రాఫిక్ జాం

అడయార్, జనవరి 2: వరుస సెలవుల తర్వాత తమ సొంతూళ్లకు వెళ్లిన చెన్నైవాసులు తిరిగి నగరానికి వస్తున్నారు. దీంతో పరనూరు టోల్‌ప్లాజా వద్ద తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. ఈ టోల్‌ప్లాజాను దాటేందుకు ఏకంగా పది నుంచి 12 గంటల సమయం పట్టింది. ఫలితంగా 25 కిలోమీటర్ల మేరకు వాహనాలు బారులు తీరాయి. దీంతో ప్రయాణికులతో పాటు స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సోమవారం అర్ధరాత్రి ప్రారంభమైన ఈ ట్రాఫిక్ సమస్య మంగళవారం ఉదయం 11 గంటలకుగానీ పరిష్కారం కాలేదు. అర్ధ సంవత్సర పరీక్షలు పూర్తికావడంతో పాఠశాల విద్యార్థులకు క్రిస్మస్ సెలవులు ఇచ్చారు. దీనికితోడు వారాంతపు, నూతన సంవత్సర సెలవులు రావడంతో పలువురు నగరవాసులు తమ కుటుంబాలతో కలిసి సొంతూళ్లకు వెళ్లారు. సోమవారంతో సెలవులు ముగియడంతో తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో చెన్నై - తిరుచ్చి జాతీయ రహదారిపైకి ఒక్కసారిగా వేలాది వాహనాలు వచ్చాయి. అవన్నీ చెంగల్పట్టు జిల్లాలోని పరనూరు టోల్‌ప్లాజా మీదుగా చెన్నైకి చేరుకోవాల్సి ఉంది. దీంతో నగరానికి వచ్చే వాహనాలు టోల్ ప్లాజాను దాటేందుకు ఏకంగా 10 నుంచి 12 గంటల సమయం పట్టింది. వరుస సెలవులు వచ్చిన ప్రతిసారీ ఈ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందని, దీనికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కనుగొనాలని స్థానికుల కోరుతున్నారు.

### మెట్రోరైళ్లలో 9.11 కోట్ల మంది పయనం

పెరంబూర్, జనవరి 2: నగరంలో నడుపుతున్న మెట్రోరైళ్లలో 2023వ సంవత్సరంలో 9.11 కోట్ల మంది ప్రయాణించినట్టు సీఎంఆర్‌ఎల్ పేర్కొంది. నగరంలో మెట్రోరైలు సేవలు ప్రారంభించిన 2015నుంచి 2023 వరకు 25,01,17,072 మంది ప్రయాణించారని తెలిపింది. 2022లో 6,09,87,765 మంది ప్రయాణించగా, 2023లో ఆ సంఖ్యకు అదనంగా 3.01 కోట్ల మంది ప్రయాణించారని సీఎంఆర్‌ఎల్ పేర్కొంది.

### ప్రధాని మోదీతో మాజీ సీఎం ఓపీఎస్ భేటీ

● ఎడప్పాడిపై ఫిర్యాదు?

అడయార్, జనవరి 2: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే బహిష్కృత నేత ఓ.పన్నీర్‌సెల్వం మంగళవారం భేటీ అయ్యారు. తిరుచ్చి విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించేందుకు వచ్చిన ఆయనతో ఓపీఎస్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామిపై ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. తిరుచ్చి విమానాశ్రయ టెర్మినల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని మోదీతో భేటీ అయ్యేందుకు ఓపీఎస్ అపాయింట్‌మెంట్ కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి సమయం కేటాయించారు. దీంతో తిరుచ్చికి వచ్చిన ప్రధానిని ఓపీఎస్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వీరిద్దరి మధ్య 20 నిమిషాల పాటు భేటీ జరిగింది. నిజానికి గతంలో ఒకసారి ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనకు వచ్చినపుడు ఓపీఎస్‌ను కలుసుకునేందుకు సమయాన్ని కేటాయించలేదు. కానీ, ఈ దఫా ఏకంగా 20 నిమిషాలు కేటాయించారు. దీంతో వీరిద్దరి మధ్య కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులను వివరించడమే కాకుండా, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామిపై ఫిర్యాదు చేసినట్టు సమాచారం. అదేసమయంలో వీరిద్దరి సమావేశం ఇపుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఓపీఎస్ మాట్లాడుతూ... తన నోటి నుంచి నిజాలు వస్తే ఈపీఎస్ జైలుకు వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో ప్రధాని మోదీతో ఈపీఎస్ భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది.

### వీసీకి ఏ ప్రాతిపదికన బెయిల్ మంజూరు చేశారు

● జిల్లా మేజిస్ట్రేట్‌కు హైకోర్టు ప్రశ్న

అడయార్, జనవరి 2: అవినీతి ఆరోపణలు, నిధుల దుర్వినియోగం, కులం పేరుతో విద్యార్థుల దూషణ తదితర కేసుల కింద అరెస్టయిన సేలం పెరియార్ విశ్వవిద్యాలయం ఉపకులపతి జగన్నాథన్‌కు ఏ ప్రాతిపదికన మధ్యంతర బెయిల్ మంజూరు చేశారో నివేదికను సమర్పించాలని సేలం జిల్లా మేజిస్ట్రేట్‌ను మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. పలు అవినీతి కేసుల్లో అరెస్టు చేసిన వీసీ జగన్నాథన్‌ను కస్టడీకి పంపించకుండా మధ్యంతర బెయిల్‌ను సేలం మేజిస్ట్రేట్ మంజూరు చేశారు. దీన్ని పోలీసులు మద్రాస్ హైకోర్టులో అప్పీల్ చేయగా, ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి పి.ధనపాల్ విచారణ జరిపారు. ఇరు వర్గాల వాదనలు ఆలకించిన తర్వాత ఇది ఒక వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన అంశమని, అందువల్ల ఇరు తరఫు అభిప్రాయాలను తెలుసుకోకుండా ఆదేశాలు జారీ చేయలేమని పేర్కొంటూ కౌంటర్ దాఖలు చేయాలంటూ వీసీతో పాటు పిటిషనర్లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, వీసీకి ఏ ప్రాతిపదికన మధ్యంతర బెయిల్ మంజూరు చేశారో వివరణ ఇవ్వాలని సేలం మేజిస్ట్రేట్‌ను ఆదేశించారు.

### ఏడేళ్ల బాలిక ఒంటినిండా వాతలు

● తల్లిదండ్రుల వద్ద పోలీసుల విచారణ



పళ్లిపాళయం వద్ద విచారణ జరుపుతున్న పోలీసులు

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): నామక్కల్ జిల్లా పళ్లిపాళయం సమీపం ఒట్టమెత్తై ప్రాంతంలో యేడేళ్ల బాలిక ఒంటిపై వాతలతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఒట్టమెత్తైలో మణికంఠన్, వనితా దంపతులు నివసిస్తున్నారు. వీరికి యేడేళ్ల కుమార్తె ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఆ బాలిక నడవలేని స్థితిలో ఓ దుకాణం వద్దకు వెళ్లి నేలపై పడింది. దుకాణం యజమాని ఆ బాలికను పైకెత్తి చూసినప్పుడు ఒంటిపై వాతలు ఉండటం చూసి దిగ్భ్రాంతి చెందాడు. ఆ వాతలు ఎవరు పెట్టారని అడిగినా ఆ బాలిక నోరుమెదపలేదు. దీంతో గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న నామక్కల్ చైల్డ్ లైన్ అధికారులు హుటాహుటిన అక్కడికి వెళ్లి బాలిక తల్లిదండ్రుల వద్ద విచారణ జరిపారు.

### కాఫీ పంటలకు చీరలతో కంచె



కొడైకెనాల్ వద్ద కాఫీ పంటల వద్ద చీరలతో ఏర్పాటు చేసిన కంచె

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): దిండుగల్ జిల్లా కొడైకెనాల్ సమీపంలోని 12 గ్రామాల్లో కాఫీ పంటలను అడవి దున్నలు, పందుల నుంచి కాపాడుకునేందుకు రైతులు రంగురంగుల చీరలను కంచెగా నిర్మించారు. కొడైకెనాల్ సమీపం పన్నైకాడు, తాండికుడి, పూలందూరు, మంగళంకొంబు, పెరుంపారై, మంజల్‌పరప్పు, కుప్పమ్మాళ్‌పట్టి, కేసీ పట్టి, పెరియూరు, ఆడలూరు, పాచ్చలూరు, పంద్రిమలై, సోలైక్కాడు తదితర గిరిజన గ్రామాల్లో రైతులు కాఫీ పంటలను, వాటితోపాటు మిరియాలు, అరటి, యాలకులు, దానిమ్మ, నిమ్మ, చౌచౌ పంటలు పండిస్తున్నారు. కొద్ది మాసాలుగా అడవి దున్నలు, పందులు ఆపంటల్లో చొరబడి పంటను నాశనం చేశాయి.ఈవిషయమై రైతులు అటవీ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో ఆ గ్రామాలకు చెందిన రైతులంతా తమ పంటలను కాపాడుకునేందుకు రంగు రంగుల చీరలతో భారీ కంచెను ఏర్పాటు చేసుకున్నారు. అడవి దున్నలు,పందులు రాత్రిపూట ఆ పొలాల వద్దకువస్తే ఆ చీరల రంగులు మెరిసేలా వాటి కళ్ళకు అగుపడతాయని, దీనితో ఆ జంతువులు పంటలలో చొరబడకుండా వెళ్ళిపోతాయని చెబుతున్నారు. పగటిపూట ఆ మార్గంలో వెళ్లేవారంతా చీరలతో ఏర్పాటైన ఆ కంచెను చూసి విస్తుపోతున్నారు.

### నిబంధనలు ఉల్లంఘించి బీచ్‌లో దిగితే చర్యలు

పెరంబూర్, జనవరి 2: స్థానిక ఈసీఆర్ రోడ్డు సమీపంలోని సముద్రతీర ప్రాంతాల్లో నిబంధనలు ఉల్లంఘించిన స్నానాలకు దిగితే చర్యలు చేపడతామని నగర పోలీసు శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆ శాఖ విడుదల చేసిన ప్రకటనలో, ఈ ప్రాంతంలోని సముద్రతీరాల్లో లోతు ఎక్కువగా ఉండడంతో పాటు అలల ఉధృతి కూడా అధికంగా ఉంటుందన్నారు. అందువల్ల ఈ ప్రాంతాల్లో ప్రజలకు స్నానాలు చేసేందుకు నిషేధం విధించామని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించి బీచ్ ప్రాంతాల్లో దిగి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## కిళంబాక్కం బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల అగచాట్లు



ఎంటీసీ బస్టాపు వెదుక్కుంటూ వెళుతున్న ప్రయాణికులు

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన కలైంజర్ సెంటినరీ బస్ టెర్మినల్‌లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నగరం నుండి కిళంబాక్కంకు సిటీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేవు కాని దక్షిణాది జిల్లాలలోని నగరాల నుంచి వచ్చి కిలాంబాక్కం వద్ద దిగే ప్రయాణికులే ప్రస్తుతం అష్టకష్టాలు పడుతున్నారు. ఎక్స్‌ప్రెస్ సర్వీసు బస్సులు నిలిపే ప్రాంతానికి సిటీ బస్సులు నిలిచే ప్రాంతానికి దూరం ఎక్కువగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. వివిధ నగరాల నుంచి వచ్చే ప్రయాణికులు కిళంబాక్కం బస్‌స్టేషన్‌లో దిగిన తర్వాత లగేజీతో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంటీసీ సిటీ బస్‌స్టాండుకు వెళ్లేందుకు బాధపడుతున్నారు. ఇదే విధంగా కిలాంబాక్కం నుంచి ఒట్టేరి, దాని చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు లగేజీతో ఎల్లప్పుడూ వాహనాల రద్దీతో ఉన్న జీఎస్‌టీ రోడ్డును దాటాల్సి ఉంది. కనీసం జీఎస్‌టీ రోడ్డుకు సమీపంలో ఆటోలు, టాక్సీలను నిలిపేందుకు అనుమతిస్తే తాము సులువగా గమ్యస్థానానికి చేరుకోగలమని ప్రయాణికులు చెబుతున్నారు. ఇక ఎక్స్‌ప్రెస్ సర్వీసు బస్సుల్లో టికెట్ల ధరలు కోయంబేడు నుంచి లెక్కగట్టి చెల్లిస్తున్నామని, అయితే కోయంబేడుకు కొన్ని కిలోమీటర్ల ముందున్న కిళంబాక్కం వద్దే తమను దింపటంతో ఆ దూరానికి సరిపడా ఛార్జీపోను మిగిలిన ఛార్జీని సక్రమంగా కండక్టర్లు చెల్లించడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. ఈ ఇబ్బందులు తాత్కాలికమైనవేనని, త్వరలో వీటిని పరిష్కరిస్తామని సీఎండీఏ అధికారులు చెబుతున్నారు.



చిత్రజ్యోతి

# అమ్మతోడు...

## 'పీఎస్' స్టోరీ అర్థంకాలేదు : శ్రేయా రెడ్డి

మణిరత్నం కలల ప్రాజెక్టు 'పొన్నియిన్ సెల్వం' కథ తనకు అర్థంకాలేదని నటి శ్రేయారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ప్రభాస్ నటించిన 'సలార్' చిత్రంలో ముఖ్య పాత్రను ఆమె పోషించారు. ఆమె పాత్రకు అభినందనలు వస్తున్నాయి. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా ఆమె అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హిస్టారికల్ మూవీలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యేందుకు వీలుగా ఆ చిత్రంలోని కథా పాత్రలను ముందుగానే వెల్లడించం వల్ల కథను సులభంగా అర్థం చేసుకుంటారని ఇటీవల ఓ నిర్మాత వ్యాఖ్యానించారు. దీనిపై శ్రేయా రెడ్డి స్పందిస్తూ... 'పొన్నియిన్ సెల్వన్' కథ నాకు అర్థం కాలేదు. ఈ సినిమా కథ ఎక్కడ ప్రారంభమై, ఎక్కడకు వెళుతుందో తెలుసుకోలేక గందరగోళానికి గురయ్యాను' అని వ్యాఖ్యానించారు. కాగా 'పీఎస్' మొదటి, రెండు భాగాలు ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో కలెక్షన్లు రాబట్టిన విషయం తెలిసిందే.

● 'కాత్తు వాక్కుల ఒరు కాదల్'


# ఉత్తర చెన్నై యువత జీవిత ఇతివృత్తం

◆ ఫస్ట్‌లుక్ విడుదల

ఉత్తర చెన్నై యువత జీవితాలు ఎలా దిగజారిపోతున్నాయనే తెలిపేలా తెరకెక్కిస్తున్న చిత్రం 'కాత్తు వాక్కుల ఒరు కాదల్'. రొమాంటిక్, కామెడీ, యాక్షన్, థ్రిల్లర్, ఎమోషనల్ వంటి కమర్షియల్ అంశాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. చెన్నై, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను చిత్రం బృందం సోషల్ మీడియా వేదికగా తాజాగా విడుదల చేసింది. చెన్నై ప్రొడక్షన్స్ పతాకంపై ఎళిల్ ఇనియన్ నిర్మాణంలో తెరకెక్కుతోంది. కథ, స్క్రీన్‌ప్లే, పాటలను అందించడమేకాకుండా కథానాయకుడిగా మాస్ రవి భూపతి నటించారు. హీరోయిన్లుగా లక్ష్మి ప్రియ, మంజుల నటించగా, ఇతర పాత్రల్లో సూపర్ సుబ్బరాయన్, సాయ్ దీనా, సత్య, కల్లూరి వినోద్, ఆదిత్య కదిర్, తంగదురై, పవర్ స్టార్ కబాలీ విశ్వంత్ తదితరులు నటించారు. రాజదురై, సుభాస్ ఎస్ మణియన్ కెమెరామెన్లుగా పనిచేయగా, జీకేవీ సంగీతం అందిస్తున్నారు.



నిర్మాత ఎళిల్ ఇనియన్‌కు అభినందన



రజనీకాంత్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

అయోధ్య కుంభాభిషేక ఘట్టం

# రజనీకాంత్‌కు ఆహ్వానం

ఈనెల 22న అయోధ్య కుంభాభిషేక ఘట్టానికి రావాల్సిందిగా సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు ఆహ్వానం అందింది. అయోధ్య, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం తరపున నిర్వాహకులు సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో పాటు కుటుంబ సభ్యులకు స్వయంగా ఆహ్వానం అందించారు. స్థానిక తేనాంపేటలో పోయెస్ గార్డెన్ లోని రజనీకాంత్ నివాసానికి ఆర్‌ఎస్‌ఎస్ సౌత్ ఆర్గనైజర్ సెంథిల్ కుమార్, సౌత్ ఇండియన్ పీఆర్వో ప్రకాష్, రాష్ట్ర జాయింట్ (పబ్లిక్ రిలేషన్స్) సెక్రటరీ రామ్ రాజశేఖర్, నగర ఇన్‌చార్జి రాంకుమార్, బీజేపీ మీడియా ప్రతినిధి అర్జునమూర్తి తదితరులు వెళ్లారు. ఈ అయోధ్య కుంభాభిషేక ఘట్టానికి కుటుంబ సభ్యులతో హాజరై, శ్రీరాముడి ఆశీస్సులు పొందాలని వారు రజనీకాంత్‌ను కోరారు.

# 'ఇండియన్-2' విడుదల ఎపుడు?

విశ్వనటుడు కమలహాసన్ - సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ఇండియన్-2' చిత్రం విడుదల తేదీపై క్లారిటీ లేకపోవడంతో ప్రేక్షకులతో పాటు కమల్ అభిమానులు గందరగోళానికి గురవుతున్నారు. సాలిగ్రామం లోని ప్రసాద్ స్టూడియోలో వేసిన భారీ సెట్‌లో ఈ చిత్రం టాకీపార్ట్ మొత్తం షూటింగ్ పూర్తిచేశారు. కేవలం రెండు పాటలు మాత్రమే మిగిలివున్నాయి. అయితే, ఈ చిత్రం విడుదల ఎప్పుడన్నది చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ వర్గాల మేరకు ఈ సినిమా వేసవి సెలవులు లేదా దీపావళికి విడుదల చేసే అవకాశం ఉందని పేర్కొంటున్నాయి. ఆ తర్వాత మరికొన్ని నెలలకు 'ఇండియన్-3' సినిమా విడుదల కావొచ్చని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్, రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఇందులో కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్‌సింగ్, ఎస్‌జే సూర్య, బాబీ సింహా, వివేక్, ప్రియా భవానీ శంకర్, బ్రహ్మానందం, సముద్రగని, నెడుముడి వేణు ఇతర పాత్రలను పోషించారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ అందించగా అనిరుధ్ రవిచందర్ సంగీతం. గత 1996లో వచ్చిన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఇండియన్'కు ఇది సీక్వెల్.



'ఇండియన్-2'లో కమల్ హాసన్



నూనెతెట్టులో చిక్కుకున్న పక్షులను శుభ్రం చేస్తున్న అటవీ శాఖ వన్యప్రాణుల సంరక్షణ సంస్థ సభ్యులు

## చమురు తెట్టులో చిక్కుకున్న పక్షులకు చికిత్స

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నూరు తీరంలో చమురుతెట్టులో చిక్కుకున్న పక్షులకు అటవీశాఖ, వన్యప్రాణుల సంరక్షణ సంస్థ సభ్యులు చికిత్సలందిస్తున్నారు. ఆ పక్షుల రెక్కల్లో ఉన్న తెట్టు వ్యర్థాలను తొలగిస్తున్నారు. గత డిసెంబర్ మొదటివారంలో 'మిచౌంగ్' తుఫాను వరదల కారణంగా ఎన్నూరు లోని ప్రైవేటు కర్మాగారాల నుంచి వెలువడిన వ్యర్థాల కారణంగా సముద్రతీర ప్రాంతంలో చమురు తెట్టు ఏర్పడింది. ఆ తెట్టు నివాస ప్రాంతాల్లోనూ పేరుకుపోయింది. ఎన్నూరు, కుశస్థలి వాగులో తెట్టులో చిక్కుకున్న వందల సంఖ్యలో పక్షులు ఎగురలేక పోతున్నాయి. వాటికి అటవీ శాఖ అధికారులు, వన్యప్రాణుల సంరక్షణ సంస్థ సభ్యులు చికిత్సలందించి గిండీ చిల్డ్రన్స్ పార్కుకు తరలించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎన్నూరు సముద్రతీర ప్రాంతానికి తెట్టులో తడిసిన పక్షులు కొట్టుకువచ్చాయి. ఈ పక్షులకు కూడా చికిత్సలందిస్తున్నారు.

## కెప్టెన్ సమాధి వద్ద రోజూ అన్నదానం



విజయకాంత్‌కు నివాళి అర్పిస్తున్న ప్రేమలత

ఐసిఎఫ్, జనవరి 2: డీఎండీకే అధినేత విజయకాంత్ సమాధి వద్ద నివాళి అర్పించేందుకు వచ్చేవారికి ప్రతిరోజూ అన్నదానం చేయనున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. ఇటీవల విజయకాంత్ కన్నుమూయగా, ఆయన పార్థివదేహానికి స్థానిక కోయంబేడులో ఉన్న డీఎండీకే ప్రధాన కార్యాలయంలోనే అంత్యక్రియలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే విజయకాంత్‌కు నివాళిఅర్పించేందుకు ప్రతిరోజూ వందలాదిమంది తరలివస్తున్నారు. దాంతో వారి కోసం ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నదానం ఏర్పాట్లు చేసినట్లు పార్టీ నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా మంగళవారం విజయకాంత్ సమాధి వద్ద ఆయన సతీమణి ప్రేమలత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొబ్బరి చెట్లను వేళ్లతో పెకలించి...

# మరో చోట నాటిన రైతు



ఎక్స్‌కవేటర్ సాయంతో కొబ్బరి చెట్టును పెకలిస్తున్న కార్మికులు

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): తిరుప్పూరు జిల్లా నాచ్చిపాళయం ప్రాంతంలో ఓ రైతు కొబ్బరి చెట్లను ఎక్స్‌కవేటర్ సాయంతో పెకలించి మరో చోట నాటించి తన వృక్ష ప్రేమను చాటారు. నాచ్చిపాళయంలో నివసిస్తున్న షణ్ముగసుందరం (54) తన కొబ్బరి తోట స్థలంలో ఇల్లు నిర్మించాలనుకున్నాడు. ఆ ప్రాంతంలో ఆయన పెంచిన 50 కొబ్బరి చెట్లు ఏపుగా పెరిగాయి. వాటిలో యేటా కాయలు కూడా కాస్తున్నాయి. ఇల్లు నిర్మించేందుకుగాను ఆ కొబ్బరి చెట్లను నరికి ముక్కలు చేయడానికి ఆయన మనసొప్పలేదు. దీంతో ఆ కొబ్బరి చెట్లను వేళ్లతో పెకలించి తనకు చెందిన మరో స్థలంలో నాటాలనుకున్నాడు. ఆ మేరకు ఎక్స్‌కవేటర్లను రప్పించి 50 కొబ్బరిచెట్లను పెకలించి, క్రేన్‌ల ద్వారా వాటిని లారీలో ఎక్కించి మరో చోటుకు తరలించాడు. అక్కడ భారీ క్రేన్లు, ఎక్స్‌కవేటర్ల ద్వారా గోతులు తవ్వి ఆ చెట్లను నాటించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ... యేళ్లతరబడి కాయలు కాసిన ఆ చెట్లను నరికేందుకు ఇష్టపడలేదని, మళ్లీ అంత ఏపుగా కొబ్బరి చెట్లు పెరిగేందుకు పదేళ్లు పడుతుందని, కనుకనే వాటిని ఖర్చులకు వెరవకుండా కిలోమీటర్ దూరంలో ఉన్న తన స్థలంలోనే నాటించానని చెప్పారు. గతంలోను కొన్ని కొబ్బరి చెట్లను ఇదే రీతిలో వేళ్లతో పెకలించి మరో చోట నాటితే ఆ చెట్లలో కాయలు కూడా కాశాయని చెప్పారు.



లారీలో తరలిస్తున్న కొబ్బరిచెట్టు



అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తున్న ప్రధాని




విద్యార్థినికి డిగ్రీ ప్రదానం చేస్తున్న ప్రధాని



విమానాశ్రయంలో మోదీకి స్టాలిన్ స్వాగతం

# మోదీ పర్యటన హైలెట్స్

● తిరుచ్చి నగరానికి విచ్చేసిన ప్రధాని మోదీకి బీజేపీ ప్రముఖులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నగరమంతటా బీజేపీ ఆధ్వర్యంలో అడుగడుగునా బ్యానర్లు ఏర్పాటు చేశారు. అదే సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఆహ్వానిస్తూ డీఎంకే శ్రేణులుబ్యానర్లు ఏర్పాటు చేశాయి.

● తిరుచ్చి విమానాశ్రయంలో దిగిన ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి శాలువతో సత్కరించి కేరళలో వైక్కమ్ ఉద్యమ విశేషాలతో కూడిన ఆంగ్ల పుస్తకాన్ని బహూకరించారు.

● ప్రధాని మోదీ కాన్వయ్ వెళుతుండగా బీజేపీ కార్యకర్తలు ఆయన వాహనంపై పూల వర్షం కురిపించారు. బీజేపీ పతాకాలు పట్టుకుని మోదీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

● ముఖ్యమంత్రి స్టాలిన్ కాన్వాయ్ వెళుతున్నప్పుడు డీఎంకే శ్రేణులు కూడా ఆయనకు ఘన స్వాగతం పలికాయి. స్టాలిన్‌కారుపై పూలు చల్లారు.

● ఎనదు మానవ కుడుంబమే- మోదీ సరికొత్త నినాదం : తిరుచ్చి భారతి దాసన్ వర్సిటీ స్నాతకోత్సవంలో మోదీ ప్రసంగిస్తూ పదే పదే నా విద్యార్థి కుటుంబ సభ్యులారా! అంటూ తమిళంలో సంబోధించారు.

● స్నాతకోత్సవంలో ప్రసంగించిన మోదీ తమిళ కవి భారతిదాసన్ కవితను తమిళంలో వినిపించి సభికుల నుంచి చప్పట్లు అందుకున్నారు. 'పుదియదోర్ ఉలగం సెయ్‌వోం' అనే కవితను తప్పులు దొర్లకుండా మోదీ వినిపించి స్టాలిన్ సహా అందరిని విస్మయపరిచారు.

● తిరుచ్చి విమానాశ్రయం కొత్త టెర్మినల్ ప్రారంభోత్సవ సభలోనూ మోదీ 'నా తమిళ కుటుంబీకులారా! అంటూ ప్రజలను సంబోధించారు.

● తిరుచ్చి విమానాశ్రయ కొత్త టెర్మినల్ ప్రారంభోత్సవ సభలో స్టాలిన్ ప్రసంగాన్ని ప్రారంభించినప్పుడు సభకు హాజరైన బీజేపీ కార్యకర్తలు బిగ్గరగా 'మోదీ...మోదీ' అంటూ నినాదాలు చేశారు. వెంటనే మోదీ ఆ నినాదాలు వద్దు అనే రీతిలో చేతితో సైగ చేశారు.

- చెన్నై, ఆంధ్రజ్యోతి

# బీమా సొమ్ము కోసం స్నేహితుడి హత్య

● ముగ్గురి అరెస్టు

అడయార్, జనవరి 2: కోటి రూపాయల కోసం స్నేహితుడిని హత్య చేసి, తాను చనిపోయినట్టు నమ్మించేందుకు ప్రయత్నించిన కేసులో ప్రధాన నిందితుడి సహా ముగ్గురిని నగర పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల చెంగల్పట్టు జిల్లా అల్లనూరు సమీపంలో గుడిసెలో పూర్తిగా కాలిన మృతదేహాన్ని స్థానికులు ఇచ్చిన సమాచారంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఓరత్తి పోలీసులు కేసు నమోదు చేసి చెన్నై అయనావరం ప్రాంతానికి చెందిన సురేష్ (38)అనే వ్యక్తిని తొలుత అరెస్టు చేశారు. అతని వద్ద జరిపిన విచారణలో స్నేహితులు కృష్ణన్ (32), కీర్తిరాజన్ అనే వారికి కూడా సంబంధం ఉన్నట్టు తేలడంతో వారిని కూడా అరెస్టు చేశారు.మృతుడిని ఢిల్లీబాబుగా గుర్తించారు. ఇదిలావుండగా అయనావరంలో జిమ్ సెంటరులో ట్రైనరుగా పనిచేసే సురేష్.. తన పేరుమీద కోటి రూపాయలకు బీమా చేసుకున్నాడు. ఈ సొమ్ము జీవించివుండగానే తనకు వచ్చేల్లా ప్లాన్ చేసి, తన వయస్సున్న స్నేహితుడు ఢిల్లీబాబుకు మాయ మాటలు చెప్పి, చెంగల్పట్టుకు సమీపంలోని అల్లనూరులోని ఒక గుడిసెకు తీసుకెళ్ళాడు. అక్కడ సురేష్, కృష్ణన్, కీర్తిరాజన్, ఢిల్లీ బాబు మద్యం తాగారు. అనంతరం ఢిల్లీబాబును హత్య చేసి పెట్రోల్ పోసి గుడిసెకు నిప్పంటిచారు. ఈ మంటల్లో కాలిపోయింది సురేషేనని మిగిలిన ఇద్దరు స్నేహితులు నమ్మించి అంత్యక్రియలు కూడా పూర్తి చేశారు. అయితే, స్నేహితులతో వెళ్లిన కుమారుడు ఢిల్లీబాబు ఇంటికి రాకపోవడంతో మృతుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అక్కడ జాప్యం జరగడంతో ఆవడి పోలీసులకు ఫిర్యాదు చేసి, హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఆగమేఘాలపై విచారణ చేపట్టిన పోలీసులు.. సురేష్, కృష్ణన్, కీర్తిరాజన్‌ను తిరువళ్ళూరు జిల్లాలో అరెస్టు చేశారు. వీరివద్ద జరిపిన విచారణలో బీమా సొమ్ముకోసం ఢిల్లీబాబును హత్య చేసినట్టు అంగీకరించారు.

## రాష్ట్రంలో ఐటీ సోదాల కలకలం

● చెన్నైలో 10 చోట్ల ● రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాంతాల్లో

అడయార్, జనవరి 2: రాష్ట్రంలో మరోమారు ఆదాయపన్ను శాఖ అధికారులు కలకలం సృష్టించారు. రాజధాని నగరం చెన్నైలో పది ప్రాంతాలను కలుపుకుని, రాష్ట్రవ్యాప్తంగా 30 చోట్ల ఐటీ సోదాలకు దిగారు. ఈ తనిఖీలు చెన్నై, మదురై, ఈరోడ్, కోయంబత్తూరు, సేలం, విరుదునగర్ తదితర ప్రాంతాల్లో జరిగాయి. ఒక్క చెన్నైలోనే ఏకంగా పది చోట్ల తనిఖీలకు దిగడం గమనార్హం. స్థానిక అన్నా నగర్‌లోని ఓ బహుళ అంతస్తులో ఉన్న ఒక ప్రైవేటు భవన నిర్మాణ కంపెనీలో ఐటీ అధికారులు సోదాలు చేశారు. అలాగే, ఎగ్మోర్‌లోని ప్రముఖ స్కూల్ డాన్‌బాస్కో సమీపంలోని మల్టీస్టోర్ బిల్డింగ్‌లో ఉన్న మరో రియల్ ఎస్టేట్ కంపెనీలో కూడా సోదాలు జరిగాయి. అదేవిధంగా షెనాయ్ నగర్, అంజికరైతో పాటు పది ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించిన అనుబంధ కంపెనీల్లో ఈ తనిఖీల జరిగాయి. ఈ కంపెనీలు భారీస్థాయిలో పన్ను ఎగవేతకు పాల్పడినటట్టు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఐటీ అధికారులు మంగళవారం బృందాలుగా విడిపోయి, రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో సోదాలకు దిగారు. ఈ తనిఖీల సందర్భంగా ఆయా కంపెనీల కార్యాలయం వద్ద కేంద్ర బలగాలు భద్రతగా ఉన్నాయి.

పెరుంగళత్తూరులో

# మొసలి పిల్ల పట్టివేత

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక పెరంగళత్తూరు రోడ్డులో సోమవారం రాత్రి సంచరిస్తున్న మొసలిపిల్లను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. గత డిసెంబర్ మొదటివారంలో తుఫాను ప్రభావిత వర్షాల కారణంగా పెరంగళత్తూరులో నెలకొన్న వరదల్లో పెద్ద మొసలి సంచరించటం చూసి స్థానికులు భీతిల్లిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అటవీ శాఖ, అగ్నిమాపక దళం సభ్యులు కలిసి ఆ మొసలిపట్టుకుని గిండి చిల్డ్రన్స్ పార్కుకు తరలించారు. ఈ నేపథ్యంలో పెరంగళత్తూరు రహదారిలో సోమవారం రాత్రి మొసలి పిల్ల సంచరిస్తుండటాన్ని వాహన చోదకులు గమనించి అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. రాత్రి 10 గంటల ప్రాంతంలో అధికారులు మొసలిపిల్లను పట్టుకున్నారు. దీనిని కూడా గిండి చిల్డ్రన్స్ పార్కుకు తరలించారు.



నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామిని మంగళవారం కలిసి శుభాకాంక్షలు చెబుతున్న ఆ పార్టీ యువజన విభాగ సంయుక్త కార్యదర్శి డాక్టర్ సునీల్

# అధిక బరువున్న ప్యాకెట్లపై కిలో, లీటర్ ధరల ముద్రణ



● అమల్లోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): అధికబరువు కలిగిన ఆహార పదార్థాల ప్యాకెట్లు, అధిక ప్రమాణం కలిగిన నూనె తదితర ద్రవరూపంతో కూడిన ప్యాకెట్లపై కిలో ధరను, లీటర్ ధరను కూడా ముద్రించాలన్న కేంద్రప్రభుత్వ ఉత్తర్వు సోమవారం నుంచి రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. ఇప్పటికే కొన్ని ప్రముఖ సంస్థలు తినుబండారాలు, గోదుమ పిండి, నూనెల ప్యాకెట్లపై వాటి బరువును బట్టి ధరలను ముద్రించి వెలువరించాయి. 50 గ్రాములున్న బిస్కెట్ ప్యాకెట్లపై బిస్కెట్ ధర ఎంతో కూడా ముద్రిస్తున్నారు. ఈ రీతిలోనే ప్రస్తుతం ఐదు కిలోలు, ఐదు లీటర్ల బరువున్న ఆహార పదార్థాల ప్యాకెట్లపై కిలో ధరలను, లీటర్ ధరలను ముద్రించి విక్రయిస్తున్నారు.



పద్మ సుబ్రమణ్యంను సత్కరిస్తున్న నిర్వాహకులు

## కన్నుల పండుగగా సంగం ఫెస్టివల్

అడయార్, జనవరి 2: స్థాని మైలాపూర్‌లోని భారతీయ విద్యా భవన్‌లో సంగం ఫెస్టివల్‌ను గత నెల 31వ తేదీ శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు. భరతనాట్య కళాకారిణి, స్కాలర్ బాలా దేవి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వివిధ రకాలైన నృత్య కళలను ప్రదర్శించారు. ఈ వేడుకలకు కార్తీక్ ఫైన్ ఆర్ట్స్, సౌత్ ఏషియన్ ఆర్ట్స్ సహకారం అందించాయి. ఈ సందర్భంగా సంగం ఫెస్టివల్ అవార్డును డాక్టర్ పద్మ సుబ్రమణ్యంకు ప్రదానం చేశారు. అలాగే, మీనాక్షి చిత్తరంజన్ పర్యవేక్షణలో 'వెన్ ఆరో స్ట్రైక్స్' అనే థీమ్‌పై భవిష్యత్ ఎడ్యుకేషన్‌పై ఒక కార్యక్రమాన్ని నిర్వహించగా, కూచిపూడి ఆర్ట్ సెంటర్ 'రుక్మిని కళ్యాణం' పేరుతో నృత్యప్రదర్శన చేశారు.

## 'సిమాట్స్'లో "స్మార్ట్ ఇండియా హాక్‌థాన్"



అడయార్, జనవరి 2: సవీత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నాలాజికల్ సైన్సెస్‌లో సిమాట్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి 'స్మార్ట్ ఇండియా హాక్‌థాన్ 2023'ను విజయవంతంగా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న బృందం ఫిట్నెస్, పోటీతత్వంపై అసమానమైన నైపుణ్యం, చాతుర్యాన్ని ప్రదర్శించి విజేతగా నిలిచింది. సిమాట్స్‌కు చెందిన స్పారోటిక్ బృందం ప్రదర్శించిన శక్తిసామర్థ్యాలు, నైపుణ్యం తదితర అంశాలు న్యాయనిర్ణేతల దృష్టిని ఆకర్షించడమే కాకుండా, ఆచరణాత్మకంగా విస్తృతమైన ప్రచారాన్ని పొందాయి. తద్వారా రూ.50 వేల నగదు బహుమతిని కూడా గెలుచుకుంది. ఈ బృందం రాణింపును సిమాట్స్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ఎం వీరయ్యన్ ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు చెన్నై బుక్ ఎగ్జిబిషన్ ప్రారంభం

చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక నందనం వైఎంసీఏ గ్రౌండ్స్‌లో బుధవారం ఉదయం పుస్తక ప్రదర్శన ప్రారంభమవుతుంది. ఈ ప్రదర్శన ఈనెల 21వరకు కొనసాగుతుంది. సుమారు 20లక్షల మంది సందర్శించే అవకాశం ఉందని, వీరి కోసం నందనం ప్రాంతం నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు సిటీ బస్ సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ సాయంత్రం ప్రముఖ రచయితలు, కవులు, సాహితీవేత్తలతో సభలు నిర్వహిస్తామన్నారు.

## 16న పాలమేడు జల్లికట్టు



చెన్నై, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మదురై జిల్లా పాలమేడులో జల్లికట్టు క్రీడలు ఈ నెల 16న నిర్వహించనున్నారు. రాష్ట్రంలో అలంగానల్లూరు జల్లికట్టు తర్వాత పాలమేడు జల్లికట్టే అత్యంత పేరుగడించింది. ఈ క్రీడకు సంబంధించి నిర్వాహకులు మదురై జిల్లా అంతటా ఆహ్వాన పత్రికలను మంగళవారం నుంచి పంపిణీ చేస్తున్నారు. పాలమేడు జల్లికట్టు మంజమేడు వాగు మైదానంలో నిర్వహించనున్నారు.